www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 16 జూన్ 2023
5
తిరుపతి



కుప్పంలో బహిరంగసభలో చంద్రబాబు

వచ్చే జన్మలోనూ కుప్పంకు సేవ చేస్తా!

భారీ 'చేరిక'లతో 'టిడిపి'శ్రేణుల్లో జోష్
అంగన్‌వాడీ డిమాండ్లపై చంద్రబాబు హామీ

ప్రజాశక్తి - కుప్పం, గుడిపల్లి

'ప్రజాబలమే నా బలం .. రానున్నది మన ప్రభుత్వమే... ఏడుసార్లు అసెంబ్లీకి పంపించిన కుప్పం ప్రజలకు ఏమిచ్చి రుణం తీర్చుకోను... వచ్చే జన్మలోనూ కుప్పంకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆ దేవుని కోరుకుంటున్నా.. మీరంతా కలసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో టిడిపిని గెలిపించాలి.. మీరు అండగా ఉంటే మీ భవిష్యత్ నాది' అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. వైసిపి హయాంలో అభివృద్ధి పడకేసిందన్నారు. ప్రతి పేదవాన్నీ ధనికులను చేసే బాధ్యత తనదన్నారు. కుప్పం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండోరోజు గురువారం నియోజకవర్గ కార్యకర్తలతో ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిసిఎన్ కల్యాణ మండపంలో కుప్పంకు చెందిన ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో వెయ్యిమంది కాంగ్రెస్ శ్రేణులతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు దాదాపు 800 మంది టిడిపిలో చేరారు. గ్రూపు రాజకీయాలు చేస్తే సహించబోనని,మెజార్టీ పెంచుకునేలా శ్రేణులు కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మీరు అండగా ఉంటే 'మీ భవిష్యత్ నా బాధ్యత'

సాయంత్రం కుప్పం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో భారీ బహిరంగసభ నిర్వహించారు. ప్రజాబలమే తన బలమని, పేదవాళ్లను ధనికులుగా చేసి చూపిస్తానన్నారు. సంపద సృష్టించే సత్తా తనకు ఉందన్నారు. 'మీరు అండగా ఉంటే మీ భవిష్యత్ నాబాధ్యత' అని అన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకూ హంద్రీనీవా కాల్వ ద్వారా నీళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. 2024లో అధికారం తమదేనని, ప్రతి ఒక్కరూ అక్రమ కేసులకు భయపడకుండా పార్టీ బలోపేతానికి పనిచేయాలన్నారు. సూపర్ సిక్స్ మినీ మ్యానిఫెస్టోతో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తానన్నారు. ఏడుసార్లు ఎంఎల్ఎగా గెలిపించి అసెంబ్లీకి పంపించిన ప్రజల రుణం ఏమిచ్చి తీర్చుకోనని భావోద్వేగంతో అన్నారు. మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ప్రజలకు సేవ చేసే భాగ్యం ఇప్పించాలని భగవంతుని కోరుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మునిరత్నం, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, త్రిలోక్, మాజీ జడ్‌పిటిసి బేటప్పనాయుడు, మండల అధ్యక్షులు బాబునాయుడు పాల్గొన్నారు. రోడ్డుషోలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం వద్దకు చేరుకున్న చంద్రబాబు తమ పార్టీ అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

వెంకటగిరిలో...

పిచ్చాటూరులో..

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- **కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి**
- **ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో అంగన్‌వాడీల నిరసన**

ప్రజాశక్తి - సత్యవేడు, యంత్రాంగం

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 26వేలు కనీస వేతనం ఇవ్వాలని జిల్లావ్యాప్తంగా ఐసిడిఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిరసనలు హోరెత్తాయి. కుప్పంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలను ఉద్దేశించి ప్రసంగించారు. తప్పకుండా అంగన్‌వాడీల డిమాండ్లను తాము అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సత్యవేడులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రమేష్ మాట్లాడుతూ తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి, బకాయిలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. అంగన్‌వాడీలతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలను వర్తింపజేయడం లేదన్నారు. నలుగురు అంగన్‌వాడీ ఆయాల ప్రమోషన్లు అడ్డుకుని సత్యవేడు ఎంఎల్ఎ చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఇప్పటికీ వారు హైకోర్టును ఆశ్రయించి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. సుప్రీం తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ ధర్నాలో కె.నిర్మల, ఏకాంతమ్మ, విజయలక్ష్మి, మంజుల, అనురాధ, శాంతి, భారతి, భువన, బుజ్జమ్మ, సెందామని, అనురాధ, సుధ పాల్గొన్నారు.

పిచ్చాటూరులో... ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా నాయకులు దాసరి జనార్ధన్ పాల్గొని అంగన్‌వాడీల ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శోభారాణికి వినతిపత్రం అందించారు. నాయకులు ఇంద్రాణి, రాజేశ్వరి, కృష్ణవేణి, శ్రీవాణి, నాగభూషణమ్మ, సిఐటియు నాయకులు నాగరాజు, మురగేషన్, మునిశంకర్ పాల్గొన్నారు.

వెంకటగిరిలో... ఐసిడిఎస్ ప్రాజెక్టును పరిరక్షించాలని, అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్‌చేస్తూ ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకులు వడ్డేపల్లి చెంగయ్య, ప్రాజెక్టు అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ 2017 నుంచి పెండింగ్‌లోఉన్న టిఎ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

పుత్తూరులో.. సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. విజిట్ల పేరుతో వేధింపులు మానుకోవాలన్నారు. డిమాండ్లు పరిష్కరించాలని 15న ప్రాజెక్టు కార్యాలయాల వద్ద, జులై 10న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునికుమారి, విజయ, హైమావతి, ప్రమీల, రాధ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - గూడూరు టౌన్

గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, ఎన్.ఎం.ఆర్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని, అలాగే ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు, హెల్త్ అలవెన్స్ లు అమలు చేయాలని, క్లాప్ డ్రైవర్లకు నెలకు 18,500రూపాయల జీతం, పి.ఎఫ్. , ఈ.ఎస్.ఐ. అమలు చేయాలని అలాగే సి.పి.ఎస్. రద్దు ఓ.పి.ఎస్. అమలు చేయాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి. గోపీనాథ్, సి.ఐ.టి.యు నాయకులు జోగి శివకుమార్ , బి.వి.రమణయ్య, పట్టణ కార్యదర్శి డి. కోటేశ్వరరావు, మురళి, కమిటీ సభ్యులు పెంచల ప్రసాద్, సుబ్బమ్మ, మని, పెంచలమ్మ, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో టిఎన్‌టియుసి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు రావిళ్ల మాధవనాయుడు ఆధ్వర్యంలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. అర్హత గల అందరినీ క్రమబద్ధీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతినాయుడు, రెడ్డెప్పనాయుడు, సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వీసీగా డి.భారతి

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా మూడు సంవత్సరాల కాలపరిమితికి వర్సిటీ సెరికల్చర్ విభాగానికి చెందిన విశ్రాంత అధ్యాపకురాలు ఆచార్య డి. భారతి నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్ భవన్ నుంచి రాష్ట్ర గవర్నర్, వర్సిటీ ఛాన్సులర్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు ఇచ్చారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సెరికల్చర్ విభాగంలో రీడర్ గా చేరిన ఆమె అసోసియేట్ ప్రొఫెసర్ గా, ప్రొఫెసర్ గా దాదాపుగా 35 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్నారు. 40 సంవత్సరాలకు పైగా పరిశోధన రంగంలో అనేక పరిశోధనలు చేశారు. ఆమె పర్యవేక్షణలో మూడు ఎం.ఫిల్ డిగ్రీలు, 9 పీహెచ్డీ డిగ్రీలు ప్రదానం చేశారు. పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన సదస్సులలో అనేక ప్రసంగాలు ఇచ్చారు. వర్సిటీలో విభాగాధిపతిగా, అకాడమీ అఫైర్స్ డీన్ గా, సైన్స్ కళాశాల డీన్, ఎగ్జామినేషన్ డీన్ గా, విభాగాధిపతిగా, వివిధ కోర్సులకు విభాగాధిపతిగా ఎన్నో ఉన్నత పదవులను సమర్ధవంతంగా, విజయవంతంగా నిర్వహించి పరిపాలన అనుభవం గడించారు. పర్యావరణం, వాతావరణ సమస్యలు మార్పులపై విద్యార్థులు పరిశోధకులచే పలు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా సంస్థల నుంచి అనేక అవార్డులు, రివార్డులు స్వీకరించారు. ఈ సందర్భంగా కులసచివులు ఆచార్య ఎన్. రజిని సెరికల్చర్ విభాగం అధ్యాపకులు, ఇతర ఆచార్యులు, బోధన, బోధనేతర సిబ్బంది నూతన విసీ ఆచార్య భారతికి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల లోపు ఉపకులపతి ఛాంబర్‌లో బాధ్యతలు తీసుకోనున్నారు.

'ఉపాధి' లక్ష్యాలను అధిగమించాలి : కలెక్టర్

తిరుపతి టౌన్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల కవరేజి, ఉద్యానపంట పురోగతిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి లక్ష్యాల మేరకు సాధించాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఉపాధి హామీ, గడప గడపకూ మన ప్రభుత్వం కింద మంజూరైన పనుల పురోగతిపై కలెక్టర్ పథక సంచాలకులు ద్వామా శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్‌నారాయణ, ఎస్ఇ ఆర్‌డబ్ల్యుఎస్ విజయకుమార్, సిపిఒ అశోక్‌కుమార్‌తో కలిసి వర్చువల్ విధానంలో ఎంపిడిఒలు, సహాయ పథక సంచాలకులు, సహాయ ప్రాజెక్టు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల హాజరు 1.25 లక్షలకు అందిపుచ్చుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. చంద్రగిరి, చిల్లకూరు, కెవిబిపురం, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి రూరల్, వరదయ్యపాలెం, వెంకటగిరి, యర్రావారిపాలెం మండలాలు పురోగతి సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

భూసేకరణలో అవకతవకలను అరికట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పెళ్లకూరు మండలం నల్లబల్లి రెవెన్యూకి చెందిన అక్క గారి పేట సర్వేనెంబర్ 497 లోని దళితుల భూములు జాతీయ రహదారి 71కి తీసుకున్నారని, అయితే అధికారులు అవకతవకలకు పాల్పడడం వల్ల నిజంగా భూమిని కోల్పోయిన దళితులకు పరిహారం అందలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్షలాది రూపాయలు చేతులు మారాయని బాధితులు వాపోయారు. ఆర్డీవోను, జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసినప్పటికీ, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ నుంచి పరిహారం చెల్లించమని ఆదేశాలు ఉన్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. దళితులు ఆఫీసు చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయారన్నారు. అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని, అర్హులకు పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య, నాయకులు ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

తిరుపతి అభివృద్ధికి కార్పొరేషన్ కృషి : కమిషనర్

తిరుపతి టౌన్: తిరుపతి అభివృద్ధికి మునిసిపల్ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తూనే వుంటుందని కమిషనర్ హరిత అన్నారు. ఏ ఊరైనా అభివద్ధి చెందాలంటె రహదారులు చక్కగా వుండాలని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. చెన్నారెడ్డి కాలనీ, దాసరిమఠం ప్రాంతాల్లో కనెక్టవిటి రహదారుల నిర్మాణాల కోసం గురువారం సాయంత్రం కమిషనర్ హరిత ఐఎఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ మోహన్ పుట్టినరోజు వేడుక

తిరుపతి టౌన్ : తిరుపతి మాజీ శాసనసభ్యులు మోహన్ జన్మదినం సందర్భంగా కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ మోహన్ నిస్వార్థ రాజకీయ నాయకుడని, అవినీతి మరక అంటని వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి.జగన్నాథం, బెల్లంకొండ సురేష్, రామారావు, మనుబోలు మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతా భవనాలు వేగవంతం చేయాలి

తిరుపతి టౌన్ : ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలు వేగవంతం చేసి సెప్టెంబర్ 15లోపు పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుంచి వర్చువల్ విధానంలో సంబంధిత కార్యదర్శులతో జగనన్న సురక్ష కార్యక్రమ సన్నద్ధత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచికలపై, రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీతో కలిసి సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. కూలీల హాజరు పురోగతికి మించి ఈ ఏడాది లక్ష్యసాధన చేస్తామన్నారు. అనీమియాతో బాధపడుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందించి, అవసరమైన ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో జిల్లా లక్ష్యాలను అందిపుచ్చుకుని పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి, ఎస్‌డిసి శ్రీనివాసులు, సిపిఒ అశోక్‌కుమార్, డిపిఒ శేఖర్ పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన జెట్రో బృందం

ప్రజాశక్తి- వరదయ్యపాలెం

శ్రీసిటీని జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ బృందం పర్యటించింది. జెట్రో కు చెందిన డైరెక్టర్ జనరల్ (చెన్నై) కౌరు షిరైషి, డైరెక్టర్ జనరల్ (అహ్మదాబాద్) తకేహికో ఫురుకావా, డైరెక్టర్ (న్యూఢిల్లీ) టాకు హిరోకి తదితర ఏడుగురు ఉన్నత స్థాయి ప్రతినిధులు బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ వారికి సాదర స్వాగతం పలికారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) శివశంకర్ శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాలతో పాటు ఇక్కడ పెట్టుబడిదారుల అనుకూల పర్యావరణ వ్యవస్థ గురించి వివరించారు. ప్రతినిధుల కోసం సామాజిక మౌలిక సదుపాయాలైన సర్వీస్డ్ అపార్ట్‌మెంట్‌లు, రెస్టారెంట్లు, విద్యాసంస్థలు, వినోద సౌకర్యాలు, గోల్ఫ్ డ్రైవింగ్ రేంజ్‌లు మొదలైన వాటిని వారు ప్రశంసించారు. పర్యటనలో శ్రీసిటీ పరిసరాలతో పాటు కొన్ని జపాన్ పరిశ్రమలను వీరు సందర్శించారు.



చెంగాలమ్మ హుండి ఆదాయం రూ.22 లక్షలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేట శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ముగిసిన నేపథ్యంలో అమ్మవారి హుండీలను గురువారం తెరిచి లెక్కించారు. 17 రోజులకు గాను రూ22,49,481/-లు నగదు ఆదాయం చేకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి, కళత్తూరు రామ మోహన్ రెడ్డి, కళత్తూరు జనార్ధన్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్ రెడ్డి, కర్లపూడి సురేష్ బాబు, మన్నెముద్దు పద్మజ పాల్గొన్నారు.

మామిడి 'కోత' నుంచి 'పూత' వరకూ...

'యాజమాన్య' పద్ధతులే 'పునాది'

రైతు'నేస్తం'



మామిడి రైతులకు అవగాహన కల్పిస్తూ...

మామిడి సీజన్ ముగింపుకొచ్చింది.. చాలా వరకు తోటల్లో కోతలు పూర్తయ్యాయి. ఈ సంవత్సరం మామిడిలో 'చీడ'ల సమస్య రైతుల నడ్డివిరిచింది.. దీనికితోడు ధరల విషయంలోనూ నిరాశే మిగిలింది. ధర లేకున్నా.. దిగులుగా ఉన్నా.. కనీసం వచ్చే ఏడాది మంచి పంట కోసం కోతల తరువాత మామిడి తోటల్లో యాజమాన్య పద్ధతులను పాటించాలని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ మెరుగు భాస్కరయ్య సూచించారు.

పజాశక్తి - తిరుపతి డెస్క్

మామిడి తోటల్లో కోతలు పూర్తయిన తరువాత నీటి తడి ఇవ్వాలి. దీంతో మొక్కలు నీరసం నుంచి తేరుకుంటాయి. మూడు నాలుగు వారాల పాటు తోటల్లో ఎలాంటి సేద్యం పనులు చేయకుండా చెట్లకు కొంత విశ్రాంతి ఇవ్వాలి. కాయలతో నిండుగా ఉన్న చెట్లు ఒకేసారి కాయలు కోసేయడం వల్ల కొంత అలజడికి గురయి బలహీనపడతాయి. జులై- ఆగస్టు నెలల్లో ఎండిన, చీడ సోకిన రెమ్మలను, నేలకు వేలాడుతున్న కొమ్మలను చెట్ల మధ్య అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను కత్తిరించాలి. దీనివల్ల సూర్యరశ్మి, గాలి సమపాళ్లలో చెట్లంతా అందుతుంది. కత్తిరించిన కొమ్మలను చెట్ల మొదట్లో వేయరాదు. దీనివల్ల తెగుళ్లు వృద్ధిచెందే అవకాశం ఉంది. కత్తిరించిన భాగాలు తడిచేలా బ్లైటాక్స్ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందు ద్రావణాన్ని (లీటరు నీటికి 3 గ్రా.) పిచికారీ చేయాలి. దీనివల్ల కత్తిరించిన భాగాల ద్వారా తెగుళ్ళు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. చెట్ల మధ్య టిల్లర్ లేదా ట్రాక్టర్ సాయంతో రెండుసార్లు దున్నాలి. కలుపు నివారించబడి, భూమిలోకి వర్షం నీరు బాగా ఇంకుతుంది.తోటను దున్నే సమయంలో ఎకరాకు 4-5 టన్నులు బాగా మాగిన పశువుల ఎరువు, 200 కిలోల జిప్సంను చెట్ల మధ్య చల్లుకుని కలియదున్నాలి. జిప్సం వల్ల భూమి గుల్లబారి వర్షపునీరు అధికంగా భూమిలోకి ఇంకుతుంది. దున్నడం పూర్తయిన తరువాత ప్రతి చెట్లుకు ఒక కిలో యూరియా, 2-3 కిలోల సూపర్ ఫాస్పేట్, 0.75-1 కిలోల పొటాష్ ఎరువులను వేయాలి. సేంద్రియ, రసాయన ఎరువులు వేసుకొన్న తర్వాత చెట్ల వరుసల మధ్య జనుము, జీలుగ వంటి పచ్చిరొట్టనిచ్చే పైర్ల విత్తనాలు చల్లి, ఆ మొక్కలు పూత దశలో భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరిగి, భూమి ఆరోగ్యం మెరుగుపడుతుంది.పచ్చిరొట్ట పైర్లను మామిడి తోటల్లో అక్టోబరులో కలియ దున్నుకోవచ్చు. తడి లేనపుడు నీటి తడి ఇవ్వాలి

చీడపీడల నివారణకు సూచనలు

కాండం, బెరడు తొలిచే పురుగులు ఆశించినపుడు జాగ్రత్తగా కత్తిరించి నాశనం చేయాలి. కాండం, కొమ్మలపై ఈ పురుగులు చేసిన రంధ్రాలలో నువాన్ మందు ద్రావణాన్ని (లీటరుకు 10 మి.లీ.) లేదా కిరోసిన్ లేదా పెట్రోల్ పోసి మట్టిలో కప్పి వేయాలి. ఆకు గూళ్ళు, బుడిపెలు, ఆకులు తినే పురుగుల నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ (ప్రొక్లైమ్) అనే మందు లీటరు నీటికి 0.5 మి.లీ. చొప్పున కలిపి పిచికారి చేయవచ్చు. ఈ దశలో పురుగులతో పాటు బంకకారు తెగులు, కొమ్మలపై నల్లకట్టు తెగులు కూడా ఆశించి నష్టపరుస్తాయి. ఈ తెగుళ్ళు ఎక్కువగా ఆశించిన కొమ్మలను కత్తిరించి నాశనం చేయాలి. మిగిలిన కొమ్మల్లో బంక, నల్లకట్టను గోనెసంచి గుడ్డతో రుద్ది శుభ్రపరిచి బ్లైటాక్స్ (లీటరు నీటికి 3 గ్రా). పిచికారి చేసి తెగుళ్ళ వ్యాప్తిని నివారించవచ్చు మామిడిలో ప్రతి ఏటా కాపు తీసుకోవడానికి కల్తారు (పాక్లబ్యుట్రోజోల్) రసాయనాన్ని సిఫార్సు చేస్తున్నారు. మామిడి చెట్లలో కల్తారు వాడి పూతను తెప్పించడమనేది మొక్కల్లో జరిగే సహజ జీవప్రక్రియను మార్పుచేసే కృత్రిమ చర్య అవుతుంది. కల్తార్ వాడకంలో రైతులు తొందరపడి నిర్ణయం తీసుకోవడం మంచిది కాదు. మెరుగు భాస్కరయ్య, ఎడిఎ వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం సెల్: 701590192

'వైఎస్‌ఆర్ బీమా' రెన్యువల్‌లో దొరవారిసత్రం ప్రథమం

ప్రజాశక్తి-దొరవారిసత్రం: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్‌ఆర్ బీమా పథకాన్ని ఈ ఏడాది రెన్యువల్ చేయడంలో తిరుపతి జిల్లాలో దొరవారిసత్రం మండలం మొదటి స్థానంలో ఉందని ఎంపీడీవో సింగయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పథకం రెన్యువల్ చేయడంలో మిగిలి ఉన్న కుటుంబాలకు ఎన్యూమరేషన్ చేయడంలో దొరవారిసత్రం 95 శాతంతో జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. వైఎస్‌ఆర్ బీమా పథకం రెన్యువల్ చేసేందుకు కృషి చేసిన మండలంలోని వాలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు, అన్ని సచివాలయంలోని సిబ్బందికి ఎంపీడీవో అభినందనలు తెలిపారు. మిగిలిన 5 శాతం మందికి గురువారం రాత్రికి పూర్తిచేసి 100 శాతం అర్హులైన వారికి ఈ పథకం లబ్ధి చేకూర్చేందుకు పూర్తిస్థాయిలో కషి చేస్తామని ఆయన వివరించారు.

కాకాణిని కలిసిన బత్తిని విజయ్‌కుమార్

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు పట్టణ వైసీపీ సీనియర్ నాయకులు బత్తిని విజయ్‌కుమార్ బుధవారం రాత్రి ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల విక్రమ సింహపురి యూనివర్శిటీ కాకాణి గోవర్ధన్ రెడ్డికి పీహెచ్ డీ డాక్టరేట్ ప్రదానం చేసింది. విషయాన్ని బత్తిని విజయ్ కుమార్ గురువారం స్థానిక మీడియాతో పంచుకున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇవాల్యుయేషన్ అండ్ న్యూ ట్రెండ్స్ ఆఫ్ పంచాయతీ రాజ్ సిస్టం అనే అంశంపై సుదీర్ఘంగా పరిశోధన చేశారన్నారు. ఆయన వెంట డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ సయ్యద్ తాజుద్దీన్, దగ్గోలు సురేంద్ర బాబు, గుణకల దామోదరం, చంద్రారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు రూరల్: విందూరులోని ఉన్నత పాఠశాలలో గురువారం ఈ సంవత్సరం కొత్తగా ప్రారంభించిన 'విందూరు హైస్కూల్ ప్లస్'లో చేరిన 15 మంది విద్యార్థినులకు 'ఎకనామిక్స్ బోధకుడు' మవులూరు సురేష్ బాబు దాతృత్వంతో కాలేజీ బ్యాగ్, నోటు పుస్తకాలు, పెన్నులు, ఫ్యాడ్లు, పౌచెస్ తదితర విద్యాసామాగ్రిని ప్రధానోపాధ్యాయులు జయరామనాయుడు అందజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్లస్ బోధనా సిబ్బంది బాలాజీ, మోహన్, తిరుపాల్, మధు, రామయ్య, కరీముల్లా ఖాన్ పాల్గొన్నారు.

అభ్యుదయ సాహిత్యానికి ఆద్యులు.. శ్రీరంగం శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో గురువారం ఆధునిక తెలుగు సాహిత్యంలో యుగకర్తగా పేరు పొందిన శ్రీ శ్రీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు రూపేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ శ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తిరుపతి జిల్లా అధ్యక్షులు యువశ్రీ మురళి మాట్లాడుతూ ఈ శతాబ్దం నాదంటూ ఎలుగెత్తి చాటిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు అని అభ్యుదయ సాహిత్యానికి ఆద్యులుగా పాలకులు, పీడితులపై తన అక్షరాలతో కలాన్ని, గళాన్ని వినిపించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, దేవేంద్ర, మాధవీలత, దాసు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికులుంటే యజమానిపై చర్యలు

ప్రజాశక్తి-కేవీబీపురం: బాలకార్మికులుంటే యజమానిపై చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి గోవిందస్వామి సూచించారు. గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోబడిన వారిని పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని.. చదివికే పరిమితం కావాలన్నారు. విద్యార్థులు ఎవరైనా పాఠశాలకు రాకుండా పనులకు వెళుతుంటే వెంటనే తమ దష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట కృష్ణయ్య, కానిస్టేబుల్ కలాం, సీఆర్‌పీ రవికుమార్, ప్రమీల, దేవసేన, మునీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

బత్తెమ్మ అంత్యక్రియల్లో బొల్లినేని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కాపుగున్నేరి పంచాయతీ ఎం.ఎం.సి కండ్రిగ గ్రామం ఎస్టీ కాలనీలో నివాసముంటున్న ఈగ బత్తెమ్మ అనారోగ్యం కారణంతో గురువారం మతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, జె.కె.స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథంనాయుడు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ప్రభుత్వ బడుల్లోనే భవిష్యత్తుకు పునాదులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసిస్తేనే అది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదిగా మారుతుందని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవిత్రా రెడ్డి మాట్లాడుతూ పలు దేశాల్లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అటువంటి దేశాల్లో ప్రభుత్వ పాఠశాలలో సీటు కోసం అధిక పోటీ ఉంటుందని పేర్కొన్నారు. అయితే మనదేశంలో ప్రభుత్వ పాఠశాలలో అటువంటి పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ఓట్లు ఉండవు కాబట్టే విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు. పటిష్టమైన విద్యను అందించాలని లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతుల కింద నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు భువనేశ్వరి, భారతి, ప్రేమలత, సమగ్ర శిక్ష జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ రామచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రబాబు, ప్రిన్సిపల్ సుధాకర్, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యారంగాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారని ..సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల విద్యాశాఖ అధికారి రవి ఆధ్వర్యంలో నియోజవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాలు, విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యారంగంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జగనన్న ఆణిముత్యాలు పంపిణీలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ఇంటర్ విద్యలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థి గవర్ల చందు(మోడల్ స్కూల్, కేవీబీపురం) ఓలూరు రాము(మోడల్ స్కూల్ , కేవీబీపురం), నాగలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రసన్న, వరదయ్యపాలెంలోని కళాశాల విద్యార్థి సుశీర్ను, అలాగే పదో తరగతి టాపర్స్ లో నారాయణవనం జడ్పీ హైస్కూలు విద్యార్థి షణ్ముఖనాథం, వరదయ్యపాలెం మండలం కానిపాకం హైస్కూల్ విద్యార్థి మాచర్ల భరత్ కుమార్, పాలమంగళం జడ్పీ హైస్కూలు విద్యార్థి జ్యోత్స్న తదితరులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నగదు ప్రోత్సాహ బహుమతిని, ప్రశంసాపత్రాలను అందించారు. జగనన్న విద్యా కానుక పంపిణీలో భాగంగా మండలంలో 4870 విద్యార్థులకు జగనన్న కిట్లను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ ఛైర్మన్ బాలాజీ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, సచివాలయం మండల కన్వీనర్ సోమశేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, వ్యవసాయ సలహా సంఘం ఛైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, సర్పంచులు, ప్రిన్సిపల్ అనిల్ కుమార్, శ్రీనివాసులు, హెచ్‌ఎం భారతి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: విద్యతోనే సమాజంలో గుర్తింపు.. గౌవరం లభిస్తుందని.. ప్రతిఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి , ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి నగదు బహుమతులు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్య ఒక్కటే మార్గమని.. గత టిడిపి ప్రభుత్వంలో ఐదు వేల రెసిడెన్షియల్ పాఠశాలలను మూసివేశారని గుర్తు చేశారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన అందించడమే కాకుండా ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టారని తెలిపారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను బాగా చదివించాలని సూచించారు. జడ్పిటిసి యామిని, చిల్లకూరు జడ్పిటిసి మన్యం శ్రీనివాసులు, నాయకులు

గోపాల్ యాదవ్, అజీజ్ సుభాన్, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారని.. దక్షిణ భారత సినీ కార్మికుల సమాఖ్య (ఫెఫ్సీ) అధ్యక్షులు ఆర్.కె.సెల్వమణి అన్నారు. పుత్తూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన నియోజకవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి, డీఈవో డాక్టర్ శేఖర్, డీవైఈవో రఘురామయ్య, పుత్తూరు, వడమాలపేట, నగరి, నింద్ర, విజయపురం ఎంఈవోలు, పుత్తూరు నగరి మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, ప్రిన్సిపల్ రఘుపతి, ప్రధానోపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 504 మార్కులు సాధించిన స్పందనకు రూ.3 వేలు, 467 మార్కులు సాధించిన దీక్షిత్‌కు రూ.2 వేలు, 465 మార్కులు సాధించిన భవ్యకు రూ.వెయ్యి నగదుతో పాటు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, సర్పంచి సుధాకర్ నాయుడు, విద్యా కమిటీ ఛైర్మన్ ధనుంజయులు ఆధ్వర్యంలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నెలవాయి ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సొరకాయలపాలెంలో గంగజాతర

ప్రజాశక్తి-క్యాంపస్: రామచంద్రాపురం మండలం సొరకాయలపాళెంలో బుధవారం గంగ జాతర ఉత్సవాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అమ్మవారికి సారె సమర్పించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి సుధారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామస్తులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాన్ని దుష్టశక్తుల నుంచి రక్షించాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లోనే చిన్నారుల ఆరోగ్యం

ప్రజాశక్తి-కోట: కోట మండలంలోని చిట్టేడు క్లస్టర్‌లో అంగన్వాడీ కార్యకర్త జయశ్రీ ఆధ్వర్యంలో గురువారం జన భాగీ దారి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టారు. అంగన్వాడీ స్కూల్‌లో పిల్లలను చేర్పించాలని.. ఆరోగ్య పరిరక్షణతో పాటు ఆంగ్ల మాధ్యమ విద్యను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెల్పర్ సుబ్బమ్మ, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఏపీవోగా దినేష్



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి ఏపీవోగా గురువారం దినేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఏపీవో కృష్ణయ్య సత్యవేడుకు బదిలీపై వెళ్లారు. తిరుపతి డ్వామా కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న దినేష్ ఏపీవోగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని, అలాగే వారికి పని దినాలు కల్పిస్తామని తెలిపారు.

అన్నపూర్ణ దివ్యక్షేత్రంలో అన్నదానం



ప్రజాశక్తి-రేణిగుంట: రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పట్టు వదలని ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య అని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సీఆర్ఎస్ బ్రాంచ్ మాజీ ఛైర్మన్ అంజిబాబు తెలిపారు. గురువారం డాక్టర్ మర్రి రాఘవయ్య 88వ జన్మదినాన్ని పురస్కరించుకొని తిరుపతి పట్టణంలోని శ్రీ కాశీ అన్నపూర్ణ దివ్య క్షేత్రం నిత్యాన్నదాన సమాజం వద్ద అన్న వితరణ కార్యక్రమాన్ని అంజిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

సమన్వయంతోనే మండలాభివృద్ధి

ప్రజాశక్తి-గూడూరు రూరల్ : ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే మండలాభివృద్ధి సాధ్యమని.. ఎంపీపీ గురవయ్య తెలిపారు. గురువారం గూడూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం శాఖల వారీగా అభివద్ధి పనులపై సమీక్షించారు. పలువురు అధికారులు గైర్హాజరు కావడంపై ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశానికి అందరూ హాజరయ్యేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేరిగ మురళీధర్ మాట్లాడుతూ పలువురు అధికారులు ప్రజలతో మాట్లాడే భాష సక్రమంగా లేదని.. సమస్యలపై కార్యాలయాలకు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అక్షరాస్యత తక్కువగా ఉంటుందని, సమస్యలపై కార్యాలయాలకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మాట్లాడాలన్నారు. స్వచ్ఛఆంధ్ర సంస్థ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉండే సమస్యలను తన దష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు వీలుంటుందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందాలని దేవసేనమ్మ సూచించారు. సమావేశంలో తహశీల్దార్ లీలారాణి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ యమునమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు యామిని, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నకే సాధ్యం

ప్రజాశక్తి-పెళ్లకూరు: గ్రామ స్వరాజ్యం జగనన్నకే సాధ్యమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పూనబాక గ్రామంలో గురువారం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎన్‌డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సేవల లబ్ధి పొందుతున్నారా.. లేదా అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు అట్ల కిషోర్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు అంతా కలిసి సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపాలిటీలనందు శాశ్వత సాంఘిక సంక్షేమ భవనాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. మండల ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, వైసీపీ మండల కన్వీనర్ సుధాకర్, సురేష్ రెడ్డి, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, అట్ల కృష్ణయ్య, కుమార్ స్వామి, లింగం నాయుడు, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

వెంకటగిరి: చింతగుంట పంచాయతీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామ సమస్యలను పరిష్కరించాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామ్‌కుమార్ రెడ్డికి తెలిపారు. రామ్‌కుమార్‌రెడ్డి తనయుడు విక్రమ్ కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీదేవి, సర్పంచ్ సాయి ప్రసన్న కుమార్, నరసింహారావు, సదానంద రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత పర్యావరణంపై అవగాహన

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం, విస్తరణ విద్యా కేంద్రం, బిసిడిఇ సంయుక్తంగా, ఎల్బీనగర్ లోని ప్రాథమిక పాఠశాలలో గురువారం పర్యావరణంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మహిళా అధ్యయన కేంద్రం, విస్తరణ విద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య సుధారాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో మానవ మనుగడ సమస్యాత్మకంగా మారుతుందన్నారు. పునర్వినియోగం, వాడి పడేసే ప్లాస్టిక్‌తో భూసారం తగ్గిపోవడం, నీటి వనరులు కలుషితమవడం జరుగుతోందన్నారు. మహిళా అధ్యయన కేంద్రం అధ్యాపకులు డాక్టర్ రమణ, డాక్టర్ జగదీశ్వరి, డాక్టర్ సునీత, మహిళ అధ్యయన కేంద్రం, విస్తరణ విద్యా కేంద్రం, యూనివర్సిటీ బీసీ డీఈ కోఆర్డినేటర్ ఆచార్య సుధారాణి, ఎల్బీనగర్ స్కూల్ ఉపాధ్యాయులు స్వర్ణలత, లక్ష్మీవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రియురాలి హత్య.. ప్రియుడి అరెస్టు

ప్రజాశక్తి-కేవీబీపురం: ప్రేమించిన ప్రియురాలిని హత్యచేసి ప్రియుడు అరెస్టయిన సంఘటన కేవీబీపురం మండలంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. రాయిపేడు గ్రామానికి చెందిన ఆనంద్(30) ఫొటోగ్రాఫర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి కొన్నేళ్ల క్రితం మునిలక్ష్మి అనే అదే గ్రామానికి చెందిన అమ్మాయితో వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన సంధ్య(28) అనే వివాహితను ప్రేమించాడు. ఆమెను సైతం వివాహం చేసుకుని అదే గ్రామంలో పక్కవీధిలోనే కాపురం పెట్టించాడు. గత కొద్దిరోజులుగా సంధ్య, ఆనంద్‌లు తరచూ గొడవలు పడుతూ ఉన్నారు. గురువారం ఇద్దరూ గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఏమి జరిగిందో.. సంధ్య శవమై కనిపించింది. గొంతు వద్ద చిన్న గాయాలు ఉండటంతో సంధ్య తల్లిదండ్రులు ఆనంద్ మద్యం మత్తులో హతమార్చాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆనంద్‌ను అదుపులోకి తీసుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఎస్ఐ సునీల్ అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చీటింగ్ కేసులో ఆరుగురికి జైలు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధి శ్రీ సిటీ పారిశ్రామికవాడలోని వి.ఆర్.వి పరిశ్రమలో 2016 సంవత్సరంలో ఇనుమును చోరీ చేసి అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్న కేసులో వరదయ్యపాలెం పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఆ కేసు ఇంతకాలం దర్యాప్తు జరిగింది. గురువారం కేసు పూర్వపరాలను పరిశీలించిన సత్యవేడు న్యాయస్థానంలోని న్యాయమూర్తి ముద్దాయిలలో చెన్నైకి చెందిన హకీంబాషా (24), జాకీర్ హుస్సేన్ (32), శహుల్ హమీద్ (26) మొహమ్మద్ రఫీ (30), నాగలాపురం మండలం బీరకుప్పానికి చెందిన రామరాజు (25), సత్యవేడు మండలం మాదన్నపాలెం గ్రామానికి చెందిన చెంగయ్య (26) అనే ముద్దాయిలను దోషిగా తేలుస్తూ వారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

ప్రజాశక్తి-ఓజిలి: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మతి చెందిన సంఘటన ఓజిలి మండల పరిధిలోని రాచపాలెం జాతీయ రహదారిలో గురువారం రాత్రి చోటు జరిగింది. నెల్లూరు వైపు నుండి సూళ్లూరుపేట వైపుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సూళ్లూరుపేటకు చెందిన వినయ్(36)ను గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి మతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఓజిలి ఎస్.ఐ. డి. ఆదిలక్ష్మి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మతిచెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా నారాయణగౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-క్యాంపస్: ఏపీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలను నగరంలోని ప్రైవేట్ హోటల్లో నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటులు తల్వార్ సమన్ మాట్లాడుతూ తన అభిమాని జన్మదిన వేడుకలకు హాజరు కావడం ఆనందదాయకమని.. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో దేవేంద్ర, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు సొంటి నాగరాజు, పరసా రంగనాథం, మాసుమయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధే టీడీపీ లక్ష్యం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని టిడిపి శాలివాహన సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ స్పష్టం చేశారు. తిరుపతి టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన బీసీ పోరుబాట చర్చావేదికలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం శాలివాహన సమస్యలపై చర్చించామన్నారు. నియోజికవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ముఖ్య అతిథులుగా జరిగిన ఈ కార్యక్రమంలో తులసీదాస్ మాట్లాడుతూ శాలివాహనులకు ఆర్థిక భరోసాతో పాటుగా అభివృద్ధిని అందించింది టిడిపినే అన్నారు. ప్రతి శాలివాహన కుటుంబానికి ఆర్థిక సహాయం, చేతి వృత్తిదారులకు పనిముట్లు, అవసరమైన ముడి సరుకు అందించి వారి సంక్షేమానికి బాటలు వేసే దిశగా చర్యలు తీసుకుంటామని సుగుణమ్మ హామీ ఇచ్చారన్నారు. ప్రత్యేకంగా శాలివాహన కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులతో శాలివాహనుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో శాలివాహన ఆరాధ్యులైన శాలివాహన చక్రవర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పార్టీ కృషి చేస్తుందని, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని శాలివాహనులందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని తెలసీదాస్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాలివాహన అధ్యక్షుడు మదానపు పోతులయ్య, తిరుపతి పార్లమెంటు బీసీ అధ్యక్షుడు సదాశివం, ఆర్‌సి. మునిక్రిష్ణ, తిరుపతి పరిశీలకులు సురేంద్ర నాయుడు, సూరా సుధాకర్, అంబూరి సిందుజ, రవికుమార్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.